# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES


సాగు నీరు కావాలంటే

## బీఆర్ఎస్‌ను గెలిపించాలి



చందంపేట మండలం తెల్దేవర్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, చిత్రంలో బీఆర్ఎస్ నేత బీల్యానాయక్

- కొనసాగుతున్న కంబాలపల్లి లిఫ్ట్ పనులు
- స్వరాష్ట్రంలోనే తండాల అభివృద్ధి
- నాటి, నేటి పరిస్థితులను గమనించి ఓటేయండి
- చందంపేట మండలంలో బీఆర్ఎస్ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రచారం

11లో..

మునుగోడుకు రాజగోపాల్‌రెడ్డి

## రూపాయి పని చేయలేదు



నాంపల్లి మండలం రేవల్లి గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నేత పాల్వాయి స్రవంతి

- ఆయనకు కాంట్రాక్టులు తప్ప అభివృద్ధి పట్టదు
- బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథతో పోయిన ఫ్లోరైడ్ సమస్య
- వేల కోట్ల నిధులతో లక్ష్మణపురం, చర్లగూడెం రిజర్వాయర్ పనులు
- నాంపల్లి మండలంలో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రచారం

8లో..

బీఆర్ఎస్ సర్కారులోనే

## మైనారిటీల సంక్షేమం

2లో..



మిర్యాలగూడ పట్టణంలో ముస్లింలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ నేత అమరేందర్‌రెడ్డి

- కంటికి రెప్పలా కాపాడుతున్న సీఎం కేసీఆర్
- మైనార్టీ గురుకులాల ఏర్పాటు, విదేశీ విద్యకు సాయం
- కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి అండగా నిలువాలి
- బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- 20 ఏండ్లలో చేయనిది 4 ఏండ్లలో చేశాం
- బీఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంట్
- నోట్ల రాజకీయాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- కనగల్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రచారం

3లో..



కనగల్ మండలం చిన్నమాధారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

ఉమ్మడి జిల్లా పరిధిలో మూడు చోట్ల జనం లేక వెలవెల

- వచ్చామా... వెళ్లామా అన్నట్లుగా వెనుదిరిగిన జనం
- సభల పేరుతో పంతం నెగ్గించుకున్న రేవంత్‌రెడ్డి
- సీనియర్లకు ఇష్టం లేకున్నా నల్లగొండలో పర్యటన

10లో..

# తుస్సుమన్న కాంగ్రెస్

### రేవంత్ సభల్లో ఖాళీ కుర్చీలు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొన్న ఎన్నికల ప్రచార సభల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఆయన ప్రసంగించే సమయానికి సభలకు వచ్చిన మెజార్టీ ప్రజలు తిరిగి ఇండ్లకు చేరకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులు ఇలా కొద్ది మందితోనే రేవంత్‌రెడ్డి సభలు కొనసాగాయి. రేవంత్ ప్రసంగించే సమయంలో నకిరేకల్, తిరుమలగిరి, యాదగిరిగుట్ట సభా ప్రాంగణాల్లో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీల ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులకు కొత్త టెన్షన్ పట్టుకుంది. రేవంత్‌రెడ్డి మీటింగ్ పెట్టి నెగెటివ్ ప్రచారానికి ఆస్కారం ఇచ్చినట్లైందన్న చర్చ ఆ పార్టీలో మొదలైంది. ఇప్పటికే ఈ నెల 22న నల్లగొండలో ఖాళీ కుర్చీలతో జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీటింగ్‌తో నెగెటివ్ టాక్ నడుస్తుండగా ఇప్పుడు రేవంత్ రెడ్డి మీటింగ్‌లు దానికి తోడయ్యాయన్న ఆందోళన ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నది. ఇదిలా ఉంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వంటి నేతలకు రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన ఇష్టం లేదని సమాచారం. కానీ నల్లగొండలో సభల పేరుతో అడుగుపెట్టి వాళ్లపై పైచేయి సాధించానని చాటుకోవడం కోసమే రేవంత్‌రెడ్డి పట్టుబట్టి జిల్లా పర్యటనకు వచ్చినట్లు మరో చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో నడుస్తున్నది. అందుకే ఐదారు గంటలు ఆలస్యమైనా సరే రేవంత్‌రెడ్డి సభలకు హాజరవడం గమనార్హం.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్24(నమస్తే తెలంగాణ)/నకిరేకల్*



నకిరేకల్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు